RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# క్యాతనపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**- నూతన 4 స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గొడిశెల సంధ్యారాణి**






**మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మే 30 (పద్మక్రాంతి):**

రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం సాధారణ కౌన్సిల్ సమావేశంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గొడిశెల సంధ్యారాణి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఆ సమావేశంలో భాగంగా తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య సేవల మెరుగుదల, కోతుల నివారణ వంటి అంశాలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుపగా ఆ అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా కొనుగోలు చేసిన 4 స్వచ్ఛ ఆటోలను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తూ క్యాతనపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్ సతీష్, డి.వై ఈ ఈ సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆశ్రిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంతోష్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిని అవమానిస్తే
# ఊరుకునేది లేదు

**- దొమ్మటి కిరణ్ కుమార్ రావు**

**పద్మక్రాంతి, మే 30, కాప్రా :**



షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు బక్కాని నరసింహులు చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావు అభ్యంతర వ్యక్తం చేశారు. తెలంగాణ అనే పదం డిక్షనరీలోలి లేదని ఎగతాళి చేయడం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరిచె చర్య అని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాల పాటు జరిగిన ఉద్యమంలో 12 వందల మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేశారని అలాంటి పోరాట చరిత్ర ను అవమానించేలా మాట్లాడడం బాధాకరమన్నారు.

వెంటనే తెలంగాణ సమాజానికి బక్కాని నరసింహులు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆలేరు ఫ్లైఓవర్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీలు





- ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలకు సూచనలు
- వాహనదారులు రోడ్డు బద్రతా నియమాలు పాటించాలి

**సామల సిద్దులు - యాదాద్రి, మే 30 ( పద్మక్రాంతి) :**

ఇటీవల ఆలేరు - రఘునాథపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై అతివేగంతో వచ్చిన టెంపో వాహనం మోటార్ బైక్‌ను బలంగా ఢీకొట్టి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ నేపథ్యంలో.. శనివారం యాదగిరిగుట్ట డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, భువనగిరి ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి సంయుక్తంగా ప్రమాద స్థలాన్ని క్షేత్ర-స్థాయిలో పరిశీలించారు.
రెండు విభాగాల డీఎస్పీలు ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అంచనా వేశారు. ఫ్లైఓవర్‌పై నిరంతరం జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు గాను రహదారులు మరియు భవనాల శాఖ, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు తక్షణమే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.
మలుపులు, వేగ నియంత్రణకు సంబంధించిన సూచనలను స్పష్టంగా కనిపించేలా బోర్డులను పొందుపరచాలన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చోట రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి సాంకేతిక రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫ్లైఓవర్లపై అతివేగం ప్రాణాంతకమని అప్రమత్తతతో వాహనాలు నడిపి ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపొద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఏఈ కరుణాకర్, ఆలేరు ఎస్ హెచ్ వో యాలాద్రి, ఎస్ఐ వినయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ క్రిష్ణ,మున్సిపల్ మేనేజర్ బుగ్గ జగన్మోహన్, స్థానిక పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ విభాగం అధికారులు ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

## డిఐజి రామారెడ్డి ని కలిసిన అక్కల సురేష్




**పద్మక్రాంతి, మే 30, కీసర :**

డీఐజీ వి.వి. రామారెడ్డి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో శివసేన తెలంగాణ రాష్ట్ర నాయకుడు, మేడ్చల్ ఇన్‌చార్జ్ అక్కల సురేష్ కుమార్ పాల్గొన్నారు. ప్రజలకు ఆయన అందించిన సేవలు ఎంతో కొనియాడ తగినవి అన్నారు. పోలీస్ శాఖకు ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాజేష్ వంశరాజ్, సంకటి కిరణ్ కుమార్, ఏంతల మహేందర్ రెడ్డి కూడా పాల్గొని వి.వి. రామారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డివిజనల్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేసిన
# భాజపా నాయకులు



**పద్మక్రాంతి, మే 30, కీసర :**

నాగారం పరిధిలో 1972 లో వేసినటువంటి కరెంటు తీగలు శిధిలావస్థకు చేరి గాలివానకు తెగి ప్రాణ నష్టం జరుగుతుందని నాగారం డివిజనల్ ఇంజనీర్ ను శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి కలిసి వినపత్రం అందజేశారు. గతంలో హనుమాన్ టెంపుల్ దగ్గర జరిగినటువంటి సంఘటన ఈరోజు ప్రశాంత్ నగర్ లో జరిగిన సంఘటన తెలుపుతూ శిథిలావస్థకు చేరినటువంటి కరెంటు తీగలను స్తంభాలను గుర్తించి, వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. డిఈ సానుకూలంగా స్పందించి మంగళవారం నాడు సందర్శనకు వస్తానని చెప్పినట్టు వారు తెలిపారు. అన్నారు.

## అసలే ఉక్కపోత...

**నరకప్రాయంగా మారిన జనజీవనం**
**అప్రకటిత కోతలతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

# ఆపై కరెంటు కోత!

**సామల సిద్దులు - యాదాద్రి, మే 30 ( పద్మక్రాంతి) :**

భానుడి భగభగలకు తోడు ఉక్కపోతతో జనం అల్లాడిపోతుంటే.. మరోవైపు అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. "అసలే ఉక్కపోత.. ఆపై కరెంటు కోత" అన్న చందంగా తయారైంది రాజాపేట మండలం లో ప్రస్తుత పరిస్థితి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎప్పుడు కరెంటు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్రకటిత కోతలకు అడ్డుకట్ట వేసి, నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




**ఛ గంటల తరబడి కోతలు.. రాత్రిళ్లు నరకం**

గత కొన్ని రోజులుగా వాతావరణంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. ఉదయం నుంచే మొదలవుతున్న ఉక్కపోతతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి తరుణంలో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో వృద్ధులు, రోగులు, చిన్న పిల్లలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ముందస్తు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్‌ను నిలిపివేయడంతో జనం నిద్రలేక అల్లాడిపోతున్నారు. కరెంటు కోతల ప్రభావం తాగునీటి సరఫరాపై తీవ్రంగా పడే అవకాశం కూడా ఉంది.
ఎక్కడా అధికారిక కోతలు లేవని, లోడ్ ఎక్కువై సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లు వేడెక్కడం, లైన్లలో సాంకేతిక లోపాలు తలెత్తడం వల్లే సరఫరాలో అంతరాయం కలుగుతోందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.
ఎండల తీవ్రతకు సాంకేతిక సమస్యలే కారణవ-వుతున్నాయని సాధ్యమైనంత వరకు త్వరలోనే పూర్తి చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నామని వినియోగదారులకు అధికారులు చెబుతున్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం



**పద్మక్రాంతి మే 30, (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

రాజేంద్రనగర్ కిస్మత్పూర్ సెక్టర్ బండ్లగూడ జాగిర్ అంగన్వాడి కేంద్రం 2 లో అంగన్వాడి టీచర్ వి.నాగలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిస్మత్పూర్ సెక్టర్ సూపర్వైజర్ రేణుక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు బాల్యారంభ సంరక్షణ మరియు విద్య ఈసిసిఈ ధ్రువీకరణ పత్రం సూపర్వైజర్ రేణుక, వి. నాగలక్ష్మితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు చిన్నారులకు నూతన యూనిఫామ్ నూతన యూని ఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే నూతనంగా చిన్నారులను పేర్లు నమోదు చేసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు విద్యాబోధన, ఆటపాటల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వారు వివరించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు, స్నేహభావాలు, శారీరక అభివృద్ధి,భాషాభివృద్ధి,మేధో వికాసం, పిల్లల్లో ఉన్న నైపు ణ్యాలు మెరుగుపడి ఎదుగుదలకు దోహదపడతాయని వారు తెలిపారు.

# ఎన్ ఐ ఎన్ కాలనీ పార్క్ అభివృద్ధిని పరిశీలించిన కొత్త కిషోర్ గౌడ్

- సుమారు 1200 గజాల పార్క్ సుందరీకరణ ప్రత్యేక కృషి
- పబ్లిక్ పార్కులు భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే బహుమతులు

**- మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్**





**బోడుప్పల్, మే 30 (పద్మక్రాంతి):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీ లోగల పబ్లిక్ పార్క్ వృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పార్కును సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంక్రీట్ జంగల్ గా మారుతున్న ఈ రోజుల్లో పబ్లిక్ పార్కును కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని లక్ష్యంతో సుమారు 1200 గజాల విశాలమైన పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగా ఓపెన్ జిమ్ పరికరాలు, వాకింగ్ ట్రాక్లు, అందమైన పూల మొక్కలతో ఆహ్లాదకర వాతావర-ణము అదేవిధంగా ఏర్పాట్లు చేయబోతున్నామని, త్వరలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆ సరళ బీరప్ప, ఎన్ ఐ ఎన్ కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ రెడ్డి, జెయింట్ సెక్రెటరీ శ్రీహరి, జనరల్ సెక్రటరీ నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధి

# ఇంధన ధరలపై 'సైకిల్' పోరాటం

- జూన్ 2 లోగా క్లియర్ అవ్వాల్సిందే!
- రైతు కష్టాలపై 'అధికారిక' హెచ్చరిక
- తుర్కపల్లి మండలంలో కొనసాగిన..
- ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య సైకిల్ యాత్ర



సామల సిద్దులు - యాదాద్రి, మే 30 ( పద్మక్రాంతి) :

నాయకుడు అంటే కేవలం ఏసీ గదులకే పరిమితం కాకుండా.. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ రోడ్లపైకి రావాలని నిరూపించారు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా శనివారం ఆయన యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు వినూత్నంగా సైకిల్ యాత్ర చేపట్టారు. సామాన్యుడిపై పడుతున్న పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని తగ్గించాలంటూ సైకిల్ తొక్కుతూ ఆయన చేసిన నిరసన స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది.

**ధాన్యం కేంద్రాల్లో 'అల్టిమేటం'.. జూన్ 2 లోగా క్లియర్ అవ్వాల్సిందే!**

సైకిల్ యాత్ర కేవలం నిరసనకే పరిమితం కాకుండా, దారిపొడవునా ఉన్న మల్లాపూర్, దత్తాయిపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా సాగుతూ తుర్కపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అక్కడ లారీల కొరత, పేరుకుపోయిన ధాన్యం నిల్వలతో రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే స్వయంగా చూశారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగే తమ ప్రభుత్వంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జూన్ 2వ తేదీ నాటికి ఏ కొనుగోలు కేంద్రంలోనైనా ధాన్యం నిల్వలు కనిపిస్తే.. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంటనే లారీలను సమకూర్చాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల నుండి హమాలీ కార్మికులను రప్పించి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.





**ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేపట్టిన సైకిల్ యాత్ర నియోజకవర్గంలో ఒక సంచలనంగా మారింది.**

**ఒకే పర్యటనలో కేంద్రంపై నిరసన, రైతులకు భరోసా, తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపుతూ సాగిన పర్యటనపై నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**పైప్‌లైన్ లీకేజీలపై స్పాట్ యాక్షన్.. ఫోన్ లైన్లో మంత్రితో టాక్**

దత్తాయిపల్లి నుండి వెంకటాపురం వెళ్లే మార్గంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ 4, 5 చోట్ల లీక్ అవుతూ నీరు వృధా కావడం గమనించిన ఆయన అక్కడి నుంచే నేరుగా మంత్రి సీతక్క తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించి, ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి , వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

సైకిల్ యాత్ర పొడవునా ప్రజలు తమ గ్రామాల్లోని పలు సమస్యలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ యాత్రలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

## ఆకుల సురేష్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం

- నాగారం కు చెందిన ఆకుల సురేష్
- సురేష్ కు అభినందనల వెల్లువ







పద్మక్రాంతి, మే 30, కీసర :

కీసర మండలంలోని నాగారం వెస్ట్ గాంధీనగర్ కు చెందిన ఆకుల సురేష్ అరుదైన ప్రతిభను చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించారు. ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న సురేష్ సంగీత రంగంలో ప్రతిభను చాటుతూ ప్రత్యేక గుర్తింపు పొందారు. బంజారాహిల్స్ కు చెందిన సత్యనారాయణ, పార్వతి దంపతుల తృతీయ కుమారుడు ఫిబ్రవరి 2న సికింద్రాబాద్ లోని జోరాష్ట్రీయన్ క్లబ్ లో నిర్వహిం చిన భారీ కీబోర్డ్ ప్రదర్శన లో పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన 2000 మంది సంగీత కళాకారులు హాజరవగా దానిలో 777 మంది ఎంపికయ్యారు. ఈ బృహత్తర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించింది. సురేష్ ఈ సంగీత కార్యక్రమం లో ప్రతిభచాటగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండింగి చేతులు మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్ ను ఈ నెల 29వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. సురేష్ గతంలోనూ ఆర్జే ఉదయ్ పేరిట రేడియో జాకీ గా పనిచేసి పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ఘనత సాధించిన సురేష్ ను స్థానికులతో పాటుగా పలువు-రు ప్రశంసించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించడం ఆకుల సురేష్ ప్రతిభకు నిదర్శనం అని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో ఆకుల సురేష్ మరెన్నో రికార్డులు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## డంపింగ్ యార్డ్‌పై దండెత్తిన అఖిలపక్షం..

### సిద్దాపూర్ కోసం ఒక్కటైన పార్టీలు

- సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు.



కొత్తూరు 30 మే ( పద్మక్రాంతి ప్రతినిధి ):

సిద్దాపూర్ ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఒకే వేదికపైకి వచ్చాయి. శనివారం జహంగీర్ పీర్ దర్గా వద్ద జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ వల్ల కాలుష్యం, ఆరోగ్య సమస్యలు, వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల భవిష్యత్తును కాపాడేందుకు పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ కోసం 75 మంది సభ్యులతో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ని ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్ ముదిరాజ్‌ను ఎన్నుకున్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రయత్నాలను అడ్డుకునేందుకు ప్రజలతో కలిసి నిరంతర పోరాటం చేస్తామని నేతలు స్పష్టం చేశారు.

# పరిశ్రమల్లో కార్మికుల భద్రతే ధ్యేయం





- నెలకు ఒకసారి ప్రత్యేక సమీక్షా సమావేశాలు
- భద్రత, కాలుష్య నియంత్రణ ఆధారంగా పరిశ్రమలకు ర్యాంకులు
- జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంలో ..
- కలెక్టర్ అనురాగ్ జయంతి

సామల సిద్దులు - యాదాద్రి, మే 30 ( పద్మక్రాంతి) :

జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు పరిశ్రమలలో పనిచేసే కార్మికుల భద్రతే ధ్యేయంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి 'జిల్లా క్రైసిస్ గ్రూప్' సమావేశాన్ని నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, కాలుష్య నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.. జిల్లాను ప్రమాద రహిత, కాలుష్య రహిత యాదాద్రి భువనగిరిగా మార్చేందుకు పరిశ్రమల యాజమాన్యాలు, ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి మరియు జిల్లా యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జిల్లాలోని 33 ప్రమాదకర పరిశ్రమలు క్రమం తప్పకుండా తమ ఆన్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్స్, ఫైర్ మాక్ ఎక్సర్‌సైజులను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు మరియు కాలుష్య నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.


సరిగ్గా ఒక నెల తర్వాత అన్ని పరిశ్రమల యా-జమాన్యాలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని అయితే, ఈ సమీక్షా సమావేశానికి ముందే అన్ని పరిశ్రమలు తమ 'సెల్ఫ్ అసెస్‌మెంట్ రిపోర్ట్' తయారు చేయాలని వాటిలో వాయు కాలుష్యం నీటి కాలుష్యం, శబ్ద కాలుష్యం, దుర్వాసన నియంత్రణ చర్యల అమలును సమగ్రంగా పొందుపరచాలని ఆదేశించారు. సమీక్షిస్తారు. ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశ్రమలను సందర్శించి నివేదికల ఆధారంగా పరిశ్రమలకు భద్రత మరియు కాలుష్య నియంత్రణ పనితీరుపై ప్రత్యేక ర్యాంకులు కేటాయిస్తారని తెలిపారు.

ఈ సమావేశంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.వి. శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రవిందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్ రావు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లాలోని 33 ప్రమాదకర పరిశ్రమల యా-జమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు అంకిత భావం తో విధులు నిర్వహించినపుడే

## వ్యక్తులు , సంస్థ పురోగతి సాధ్యం

**వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సిహెచ్ విద్యాసాగర్**



పద్మక్రాంతి మే 30, (రాజేంద్రనగర్ ప్రతినిధి):

ఉద్యోగులు అంకిత భావం తో విధులు నిర్వహించినపుడే వ్యక్తులు , సంస్థ పురోగతి సాధ్యమని ప్రొఫేసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సిహెచ్ విద్యాసాగర్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం లో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా పని చేస్తున్న హరి సింగ్, డ్రైవర్ గా పని చేస్తున్న ఈ. లక్ష్మీ నారాయణ లు ఈ నెల 31 వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్బంగా పరిపాలనా భవనం కమిటీ హాల్ లో వారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్య అతిధి గా హాజరు అయిన వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సిహెచ్ విద్యాసాగర్ వారిద్దర్నీ సన్మానించారు. సుదీర్ఘ కాలం వారిద్దరూ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలని కొనియాడారు. ప్రతి ఉద్యోగి తన విధులని నీతి, నిజాయితీ లతో నిర్వర్తించినపుడే వ్యక్తి గత పురోగతి, సంస్థ పురోగతి సాధ్యం అవుతుందని రిజిస్ట్రార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది హరిసింగ్, లక్ష్మి నారాయణ లతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారు విశ్వ విద్యాలయానికి అందించిన సేవలని అభినందించారు.

## పిజెటీఎయు నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ వలిహుస్సేన్ ఉద్యోగ విరమణ

పద్మక్రాంతి మే 30, (రాజేంద్రనగర్ ప్రతినిధి):

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో సీనియర్ లైబ్రరీ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వలిహుస్సేన్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వలి హుస్సేన్ ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తో పాటు గ్రంథాలయ సిబ్బంది, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డాక్టర్ ఎన్ పీ రవికుమార్ ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం బోధనేతర సంఘం నేతలు, అలాగే లైబ్రరీ సిబ్బంది పాల్గొని విశ్వవిద్యాలయానికి మూడు దశాబ్దాలకు పైగా వలి హుస్సేన్ అందించిన సేవలను కొనియాడారు. పని పట్ల అంకితభావం, నిబద్ధతతో వలి హుస్సేన్ అందరికీ ఆదర్శంగా పనిచేశారని ఈ సందర్భంగా గ్రంథ పాలకులు డాక్టర్ ఎన్ పి రవికుమార్ అన్నారు. తమ తోటి ఉద్యోగులందరి సహకారంతో తనకు అప్పగించిన బాధ్యతలను తన శక్తి మేరకు నిర్వహించగలిగానని ఈ సందర్భంగా వలిహుస్సేన్ అన్నారు. రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హుస్సేన్ కుటుంబ సభ్యులు ఆయన శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



